లేచిన వేళా విశేషమనండి, వచ్చిన దుర్వార్తవల్లననండి, మనసు పరిపరివిధాలపోయి చికాకుగా వుంది. దానికి సాయం తల మాసింది. ప్రై... శలవు రోజూ. దానా దీనా క్షౌరం చేయించుకో దలుచుకుని మా నౌకర్ని పిలి... మంగలిని తీసుకు రమ్మన్నాను. మా పక్క వీధిలో ఓ ముసలాయన పరమ... పదించినందువల్ల వాడి వాద్య సంగీత పాండిత్యానికి గిరాకి తగిలిన సందర్భంలో [illegible]గా క్షౌరం చేసే మంగలి లేకపోతే మా కోలనీ కంతకీ 'పూర్వసువాసిని [illegible]'గా పేరు పొందిన సుబ్బయ్యనే మంగలిని తీసుకొచ్చేడు.

"[illegible] కూడా చేస్తావా?" అని అడిగేను. [illegible]

[illegible]

[illegible] తల వాడిచేతిలో పెట్టి పేపరు చదువుతూ కూర్చున్నాను. పే కమిటీ రిపోర్టు చదువుతుంటే లాగుంది, స్పృహ తప్పింది. మళ్ళీ ఒంటిమీద స్పృహొచ్చేటప్పటికి సుబ్బయ్య పొది సర్దుకుని డబ్బుకోసం చెయ్యి జాచేడు. వాణ్ణి పంపించేసి యింట్లోకి అడుగెట్టగానే మా ఆవిడ ఎదురయి పరాయి మొగాడెదురైనట్టుగా పవిట సద్దుకుని మళ్ళీ నా మొహంకేసి తేరిపార చూసి "మీరా? అవ్వ! అవ్వ! అదేమిటండీ అలా చేయించుకున్నారూ? రేపు మావాళ్ళొస్తున్నారు కూడాను" అంది కంట తడి పెడుతూ. అనుమానంగా నెత్తి మీద చెయ్యెట్టి చూసుకున్నాను. టూత్‌బ్రష్ మీద చెయ్యెట్టినట్టుంది. అద్దంలో చూసుకుంటే అసలా తల నాదేనా అని అనుమానం వేసింది. చుట్టుకొలతా వ్రుతల వైశాల్యం పూర్తిగా మారిపోయాయి. వెంట్రుకల సగటు పొడుగు అర్థ సెంటీమీటరు.

"రాస్కెల్! జడ్జిగారికి కూడా చేసేనన్నాడు" అన్నాను నా అక్కసు అంతా సుబ్బయ్యమీద కక్కుతూ.

"జడ్జిగారంటే ఆయనేనా? మొన్న భరతనాట్యానికి వెళ్ళినప్పుడు మన ముందు వరసలో కూర్చున్నాడు!" అడిగింది మా ఆవిడ.

